సాక్షి 24|7
తూర్పుగోదావరి
శనివారం 28-4-2018
Sat, 28 April 2018
epaper.sakshi.com/c/28237548

# ఎంఎస్ఐటీ అడ్మిషన్లకు నోటిఫికేషన్ జారీ

బాలాజీచెరువు (కాకినాడ సిటీ):

కాకినాడ జేఎన్‌టీయూలో నిర్వహిస్తున్న మాస్టర్ ఆఫ్ సైన్స్ ఇన్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ(ఎంఎస్ఐటీ)కి అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. రెండు సంవత్సరాల వ్యవధిగల ఈ కోర్సును అమెరికాలోని కార్నెగీ మెల్లాన్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. 2018-19 సంవత్సరానికి సంబంధించి ఎంఎస్ఐటీ ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల చేశారు. ఆ వివరాలను కోర్సు మెంటర్ వీరభద్రయ్య శుక్రవారం వివరించారు.

సీట్ల సంఖ్య: 50
**వాక్ ఇన్ ఎంట్రన్స్ టెస్ట్** : మే 16 నుంచి మే నెల 28వ తేదీ వరకూ
**దరఖాస్తు స్వీకరణకు చివరి తేదీ** : మే 28
**ప్రవేశ పరీక్ష** : మే నెల 22వ తేదీ నుంచి ప్రారంభం
**ఫలితాలు** : జూన్ 2న, కౌన్సెలింగ్ జూన్ 13వ తేదీ నుంచి
**ఎంపికైన అభ్యర్థులకు ప్రిపరేటరీ కోర్సు** : జూన్ 27వ తేదీ నుంచి
**మెయిన్ కోర్సు** : ఆగస్టు 1వ తేదీ నుంచి ప్రారంభం
**అర్హతలు** : బీటెక్, బీఈ (అన్ని విభాగాలు). **కాంటాక్ట్** : 77998 34586

Sat, 28 April 2018
epaper.sakshi.com/c/28237571

# ఒక్కరోజులో రూ. కోటి ముందస్తు పన్నుల వసూలు



**జేఎన్‌టీయూకే ప్రిన్సిపాల్ ప్రసాదరావు నుంచి చెక్కు అందుకుంటున్న ఆర్ఓ శామ్యూల్**

కాకినాడ: ముందస్తు పన్ను వసూళ్లకు వివిధ వర్గాల నుంచి మంచి స్పందన కనిపిస్తోంది. ఏప్రిల్ నెలాఖరు నాటికి పన్ను చెల్లించిన వారికి ఐదు శాతం మినహాయింపు ఇస్తూ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ తీసుకున్న నిర్ణయం సత్ఫలితాలనిస్తోంది. కాకినాడ కార్పొరేషన్ పరిధిలో ఒక్క శుక్రవారం రోజునే రూ. కోటి మేర ముందస్తు పన్ను వసూలైంది. ఈ మొత్తంలో రూ. 64 లక్షలు కాకినాడ జేఎన్‌టీయూ నుంచి వసూలైంది. మిగిలిన సొమ్ము వివిధ వ్యాపార వర్గాలవారు, ప్రజలు చెల్లించారు. ఇప్పటి వరకు రూ. ఆరు కోట్ల మేర ముందస్తు పన్ను వసూలైనట్టు కాకినాడ నగరపాలక సంస్థ రెవెన్యూ అధికారి ఆకుమర్తి శామ్యూల్ చెప్పారు. ఐదు శాతం మినహాయింపుతో ముందస్తు పన్ను చెల్లించేందుకు ఏప్రిల్ నెలాఖరు వరకు గడువు ఉందని, ఈ అవకాశాన్ని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కార్పొరేషన్ కమిషనర్ శివపార్వతి, డిప్యూటీ కమిషనర్ కె. సురేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

Sat, 28 April 2018
epaper.sakshi.com/c/28237623